క్లుప్తంగా

విధుల నుంచి ఆర్డీఓ రిలీవ్



భావోద్వేగానికి గురై కంట నీరు పెట్టుకుంటున్న ఆర్డీఓ శ్రీనివాస్‌రావు

మిర్యాలగూడ : మిర్యాలగూడ రెవెన్యూ డివిజన్‌కు సబ్ కలెక్టర్ హోదాను ప్రభుత్వం కల్పించింది. అందుకుగాను మిర్యాలగూడ సబ్ కలెక్టర్‌గా అమిత్‌నారాయణ్ గురువారం బాధ్యతలు స్వీకరించగా ఇన్ని రోజులు బాధ్యతలు నిర్వర్తించిన ఆర్డీఓ శ్రీనివాస్‌రావు రిలీవ్ అయ్యారు. కార్యాలయం నుంచి బయటకు వస్తున్న సమయంలో ఆర్డీఓ శ్రీనివాస్‌రావుతో పలువురు ఉద్యోగులు, పరిచయం ఉన్న వ్యక్తులు కలిసి మాట్లాడుతుండగా భావోద్వేగానికి గురై కంట నీరు తెచ్చుకున్నారు.

పోలీస్ స్టేషన్ తనిఖీ



గౌరవ వందనం స్వీకరిస్తున్న ఎస్పీ శరత్ చందర్ పవార్

అడవిదేవులపల్లి : మండల కేంద్రంలోని పోలీస్‌స్టేషన్‌ను గురువారం నల్లగొండ ఎస్పీ శరత్ చందర్ పవార్ ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ముందుగా పోలీస్ గౌరవ వందనం స్వీకరించారు. ఈనెల 7వ తేదీ నుంచి జరగనున్న గణేష్ నవరాత్రి ఉత్సవాలను శాంతియుతంగా జరుపుకోవాలన్నారు. ఆయన వెంట మిర్యాలగూడ డీఎస్పీ రాజశేఖరరాజు, మిర్యాలగూడ రూరల్ సీఐ వీరబాబు, అడవిదేవులపల్లి ఎస్ఐ శేఖర్‌లతో పాటు పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

త్రిపురారం: దోమల కుట్టడం ద్వారా విష జ్వరాలు వస్తాయని.. విద్యార్థులు పాఠశాల, ఇళ్ల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని జిల్లా మలేరియా అధికారి దుర్గయ్య సూచించారు. గురువారం త్రిపురారం మండలంలోని కంపాసాగర్ టీఎస్ మోడల్ స్కూల్‌లో త్రిపురారం పీహెచ్‌సీ ఆధ్వర్యంలో విద్యార్థులకు పరిసరాల పరిశుభ్రత, దోమల నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై నిర్వహించిన అవగాహన సదస్సులో ఆయన మాట్లాడారు. అనంతరం పాఠశాలలో పరిసరాల్లో మురుగు కాలువల్లో ఆయిల్ బాల్‌ను వదిలారు. అనంతరం కేజీబీవీని తనిఖీ చేసి వైద్యసిబ్బందితో విద్యార్థినులకు పరీక్షలు నిర్వహించారు. కార్యక్రమంలో మండల వైద్యాధికారి డాక్టర్ శంకర్ నాయక్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

తక్కెళ్లపల్లిలో సీసీ కెమెరాల ఏర్పాటు

చింతపల్లి : మండల పరిధిలోని తక్కెళ్లపల్లిలో గురువారం గ్రామ మాజీ ఉప సర్పంచ్ మేతరి శోభారాణి యేసు ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలను నాంపల్లి సీఐ నవీన్ కుమార్ ప్రారంభించారు. సందర్భంగా ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ యాదయ్య, మాజీ సర్పంచ్ గుండ్లపల్లి అనిత నర్సింహారెడ్డి, మాజీ ఎంపీటీసీ శ్రీశైలం, యాదయ్య, మాజీ కోఆప్షన్ సభ్యులు రామస్వామి గౌడ్ పాల్గొన్నారు.

భూ సమస్యలు పరిష్కరిస్తాం

చందంపేట : పెండింగ్‌లో ఉన్న భూ సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని దేవరకొండ ఆర్డీఓ శ్రీరాములు రెవెన్యూ అధికారులకు సూచించారు. గురువారం నేరెడుగొమ్ము మండల కేంద్రంలో రైతులు, పంచాయతీ కార్యదర్శులతో నిర్వహించిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ సమావేశంలో ఇన్‌చార్జ్ తహసీల్దార్ శ్రీనివాస్, డిప్యూటీ తహసీల్దార్ అయూబ్, ఎస్ఐ సతీష్ పాల్గొన్నారు.

చిన్నఅడిశర్లపల్లిలో సామాజిక తనిఖీ

కొండమల్లేపల్లి : మండలంలోని చిన్నఅడిశర్లపల్లి గ్రామంలో జిల్లా కలెక్టర్ ఆదేవాల మేరకు గురువారం సామాజిక తనిఖీ నిర్వహించారు. జిల్లా ఆడిట్ అధికారి సుమానంద్ ఆధ్వర్యంలో వన మహోత్సవంలో చేపట్టిన ప్లాంటేషన్, శానిటేషన్ పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. అనంతరం వన నర్సీలను, గ్రామపంచాయతీలో పలు రికార్డులను పరిశీలించారు. ఆయన వెంట ఎండీ.హఫీజ్, ఎంపీడీఓ రాం రెడ్డి, ఏపీఓ , పంచాయతీ కార్యదర్శి సరస్వతి తదితరులున్నారు.

బాధిత కుటుంబానికి భగత్ పరామర్శ

త్రిపురారం : మండలంలోని చెన్నాయిపాలెం గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నాయకుడు బొలిగొర్ల సైదులు గురువారం అనారోగ్యంతో మృతిచెందాడు. సమాచారం తెలుసుకున్న భగత్ యాదవ్ మృతుడు సైదులు ఇంటికి వెళ్లి మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో త్రిపురారం మాజీ సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి, జిల్లా నాయకులు జానయ్య, సత్యం, మట్టయ్య ఉన్నారు.

ఉపాధ్యాయులే మార్గ నిర్దేశకులు

మిర్యాలగూడ : ఉపాధ్యాయులే విద్యార్థికి మార్గ నిర్దేశకులని పలువురు ప్రజాప్రతినిధులు, ప్రజలు అభిప్రాయం వ్యక్తం చేశారు. ఉపాధ్యాయ దినోత్సవాన్ని గురువారం మిర్యాలగూడ పట్టణంతో పాటు గ్రామాల్లోని ప్రభుత్వ, ప్రైవేట్ విద్యా సంస్థల్లో ఘనంగా నిర్వహించారు. జప్తివీరప్పగూడెం జెడ్పీహెచ్‌ఎస్‌లో, పట్టణంలోని ఆదిత్య పాఠశాలలో సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో జప్తివీరప్పగూడెం జెడ్పీహెచ్‌ఎస్ హెచ్‌ఎం శిరీష, ఉపాధ్యాయులు కోటయ్య, జగదీశ్వర్‌రెడ్డి, మాధవి, శ్రీనివాస్‌రెడ్డి, జలరాం, చంద్రకళ, రవి, ఆదిత్య పాఠశాల కరస్పాండెంట్ అమరేందర్‌రెడ్డి, నాగరాజు, అనిత, శ్రీనివాస్, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

మిర్యాలగూడ అర్బన్: గురుపూజోత్సవ వేడుకలను గురువారం పట్టణంలోని విజేతడిగ్రీ కళాశాలలో నిర్వహించిన కార్యక్రమంలో సర్వేపల్లి రాధాకృష్ణ చిత్ర పటానికి ప్రిన్సిపాల్ ధనుంజయ పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం గురువు ప్రాముఖ్యతను వివరించారు. ఈ కార్యక్రమంలో కామర్స్ ప్రొఫెసర్ ఆకుల రవి తదితరులున్నారు.

సుబ్బారావుకు సన్మానం..

ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా మానవ హక్కుల వేదిక నాయకులు సుబ్బారావు ను గురువారం స్థానిక 28వ వార్డు కౌన్సిలర్ ఖాదర్ ఆధ్వర్యంలో సన్మానించారు. ఈ కార్యక్రమంలో బీసీ సంఘం జేఏసీ కో కన్వీనర్ దసరాజు జయరాజు, చేగొండి మురళీయాదవ్ పాల్గొన్నారు.

వాసవీ, వనిత క్లబ్ ఆధ్వర్యంలో..

మిర్యాలగూడ టౌన్ : వాసవి, వనిత కుసుమాంబ క్లబ్‌ల ఆధ్వర్యంలో పట్టణంలోని తాళ్లగడ్డ ప్రాథమిక పాఠశాలలో కేసీ గుప్తా జయంతితో పాటు ఉపాధ్యాయు దినోత్సవం సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు మంగమ్మ, ఉపాధ్యాయులు హరి, హుస్సేన్, మంజుల, జానకిలను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ డిస్ట్రిక్ ఇంచార్జి పీఆర్ఓ, సిల్వర్ స్టార్ కేసీజీఎఫ్ రాయపూడి భవాని, గుంటూరు పద్మసత్యనారాయణ, వీరవెల్లి పద్మావతి, కొప్పురావూరి రమాదేవి, గుంటూరు అనిత, భువనగిరి లావణ్య, కొండూరు ఇందిరా, పైడిమర్రి ఉషాబాల, గుండా లక్ష్మి. జెయిని సుష్మిత తదితరులు పాల్గొన్నారు. అలాగే తడకమళ్లలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు పరమేశ్వర్, అంకిరెడ్డి, పండితిరెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, కవిత, నిరంజన్‌రెడ్డి, కె. శ్రీనివాస్‌రెడ్డి, సత్యనారాయణ, సురేష్‌వర్మ, అమృతారెడ్డిలను ఘనంగా సత్కరించారు. అనంతరం క్విజ్ పోటీలో ప్రతిభాను కనబరిచిన విద్యార్థులకు బహుమతి ప్రదానోత్సవం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మారం బిక్షమయ్య, హైదారాబాద్ సీనియర్ జర్నలిస్ట్ జూలూరు పుండరీచారి, అనంతుల యాదగిరి తదితరులున్నారు. పట్టణంలోని మేరెడ్డి రామచంద్రారెడ్డి స్మారక గ్రంథాలయంలో ఉపాధ్యాయులు యోగా గురువు పోలిశెట్టి లక్ష్మయ్య ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు. ముందుగా సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు .ఈ కార్యక్రమంలో వీరారెడ్డి, వెంకటేశ్వర్లు, శంకర్, సత్యనారాయణ, సరస్వతి, విజయకుమారీ, నీలిమా, పద్మావతి, శారత, కీర్తన, సుబ్బారావు, వరలక్ష్మి, అనసూర్య తదితరులున్నారు. ఫౌండర్ ఆఫ్ జనయేత్రీ చైర్మన్ డాక్టర్ మునీఆర్ అహ్మద్ షరీఫ్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ముందుగా రాధాకృష్ణన్ చిత్రపటం వద్ద నివాళులర్పించారు. అనంతరం ఉపాధ్యాయు వృత్తిపై వివరించారు. అదే విధంగా విశ్వమాత మదర్ థెరిస్సా వర్ధంతిని కూడా ఘనంగా నిర్వహించారు. అనంతరం ఆసుపత్రిలో పండ్లు పంపిణీ చేశారు.



మిర్యాలగూడ టౌన్ : ఉపాధ్యాయులను సన్మానిస్తున్న స్థానికులు



దేవరకొండ : అధ్యాపకులను సన్మానిస్తున్న బీసీ సంక్షేమ సంఘం సభ్యులు

తిరుమలగిరి(నాగార్జునసాగర్) : భారతదేశ మాజీ ఉప రాష్ట్రపతి డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతిని అల్వాల ప్రాథమికోన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు సక్రు నాయక్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా రాధాకృష్ణన్ చిత్రపటానికి ఆయన పూల మాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు కూన్ రెడ్డి సైదిరెడ్డి, రామాంజిరెడ్డి, విజయలక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

పెద్దఅడిశర్లపల్లి : మండలంలోని పాఠశాలలోగురుపూజోత్సవ కార్యక్రమాన్ని గురువారం ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు తమ తమ గురువులను సన్మానించారు. అంతకముందు సర్వే పల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.



మిర్యాలగడూ : జప్తివీరప్పగూడెం జెడ్పీహెచ్‌ఎస్‌లో..

దేవరకొండ : భారత మాజీ ఉప రాష్ట్రపతి డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతిని పురస్కరించుకొని దేవరకొండ మండల పరిధిలోని ఆయా ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో గురువారం ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. పట్టణంలోని రిటైర్డ్ ఉద్యోగుల సంఘం భవనంలో సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాల అధ్యాపక సిబ్బందిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో చింతపల్లి శ్రీనివాస్‌గౌడ్, చాల్లేటి భాస్కరాచారి, బ్రహ్మచారి, అంజయ్య, సత్యం, గంగిడి దామోదర్‌రెడ్డి, పంగునూరి లింగయ్య, ఐజాక్, వనం బుచ్చయ్య తదితరులు పాల్గొన్నారు.

పెద్దవూర : మాజీ రాష్ట్రపతి సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి సందర్భంగా ఆయా పాఠశాలల్లో రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఉపాధ్యాయులను విద్యార్థులు శాలువాలు, పూలమాలలతో సత్కరించి జ్ఞాపికలను అందించారు.

కొండమల్లేపల్లి : మండల కేంద్రంలోని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో గురువారం గురుపూజోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. అనంతరం ఉపాధ్యాయులను విద్యార్థులు సన్మానించారు.



మిర్యాలగూడ అర్బన్ : విజేత డిగ్రీ కళాశాలలో ..



తిరుమలగిరి : అల్వాల ప్రాథమికోన్నత పాఠశాలలో..

ఎల్‌కెఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో..

చందంపేట : ముర్పునూతల ప్రాథమిక పాఠశాలలో ఎల్‌కెఆర్ (లోకసాని కృష్ణారెడ్డి ఫౌండేషన్) ఆధ్వర్యంలో గురుపూజోత్సవ వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులను ఫౌండేషన్ ఆధ్వర్యంలో సన్మానించి జ్ఞాపికను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ అధ్యక్షులు లోకసాని కృష్ణారెడ్డి, నవీన్‌రెడ్డి, నిరంజన్, హూన్య నాయక్, ఉపాధ్యాయులు, శ్రీనివాస్, గ్రామస్తులు నిరంజన్, ప్రశాంత్, బలరాం పాల్గొన్నారు.

గుర్రంపోడు : మండలంలో ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు పాఠశాలల్లో ఘనంగా నిర్వహించారు. సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ ఎం ఎస్. యాదయ్య, టీచర్లు పాల్గొన్నారు.



కొండమల్లేపల్లి జెడ్పీహెచ్‌ఎస్‌లో..



పెద్దవూర : ఆశ్రమ పాఠశాలలో హెచ్‌ఎంను సన్మానిస్తున్న విద్యార్థులు



గుర్రంపోడు : పిట్టలగూడెం జెడ్పీహెచ్‌ఎస్‌లో..

శాంతియుతంగా జరుపుకోవాలి

మిర్యాలగూడ : నియోజకవర్గ వ్యాప్తంగా నిర్వహించే వినాయక చవితి ఉత్సవాలు శాంతియుతంగా జరుపుకోవాలని ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి అన్నారు. గురువారం సబ్ కలెక్టర్ కార్యాలయంలో సబ్‌కలెక్టర్ అమిత్‌నారాయణ్ ఆధ్వర్యంలో నిర్వహించిన పీస్ కమిటీసమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. పండుగ కోలాహలంగా నిర్వమించుకునేందుకు ఒకరికొకరు సహకరించుకోవాలన్నారు. ఈ సమావేశంలో ఆర్డీఓ శ్రీనివాస్‌రావు, డీఎస్పీ రాజశేఖర్‌రాజు, తహసీల్దార్ హరిబాబు, ఆయా పార్టీల నాయకులు, ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.

8న జిల్లా బేస్ బాల్ జూనియర్ జట్ల ఎంపిక

మిర్యాలగూడ టౌన్ : మండలంలోని అవంతిపురం ప్రకాష్ రెసిడెన్షియల్‌లో బేస్ బాల్ జూనియర్ బాలబాలికల జట్లను ఈనెల 8న ఎంపిక చేయనున్నట్లు నల్లగొండ జిల్లా బేస్ బాల్ అసోసియేషన్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు అమరావతి సైదులు, చిర్ర మల్లేష్ యాదవ్ తెలిపారు. గురువారం స్థానికంగా వారు విలేకరులతో మాట్లాడుతూ 2007 జనవరి 1వ తేదీ నుంచి 2009 జనవరి 1వ తేదీ వరకు వయస్సు ఉండి ఆసక్తిగల క్రీడాకారులు ఎంపిక శిబిరానికి 8వ తేదీ ఉదయం 10గంటలోగా హాజరుకావాలన్నారు. ఈనెల 14, 15, 16వ తేదీల్లో నిర్మల్ జిల్లాలో బేస్ బాల్ రాష్ట్ర స్థాయి పోటీలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఆ పోటీలకు జట్లను ఎంపిక చేయనున్నట్లు పేర్కొన్నారు. పూర్తి సమాచారం కోసం సెల్ నంబర్లు–9705352638, 9347007406, 9550463714 సంప్రదిచాలని కోరారు.

ఓబీసీ మోర్చా కన్వీనర్‌గా నవీన్ యాదవ్

త్రిపురారం : బీజేపీ ఓబీసీ మోర్చ నియోజకవర్గ అధ్యక్షుడిగా నిడమనూరు మండలంలోని ముకుందాపురం గ్రామానికి చెందిన ముద్ద నవీన్ మాదవ్ నియమితులయ్యారు. ఈ మేరకు గురువారం ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షుడు పిట్టల శ్రీనివాస్, ముద్ద నవీన్ యాదవ్‌కు నియామక పత్రం అందజేశారు. తన నియామకానికి సహకరించిన నియోజకవర్గ బీజేపీ ఇన్‌చార్జ్ కంకణాల నివేదితరెడ్డి, రాష్ట్ర నాయకుడు మన్నెం రంజిత్ యాదవ్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఓబీసీ మోర్చా రాష్ట్ర కోశాధికారి రమేష్, అనీల్ కుమార్, జిల్లా కార్యదర్శి నాగరాజు, రాజ శేఖర్ యాదవ్ పాల్గొన్నారు.

మున్సిపల్ కమిషనర్‌కు సన్మానం

హాలియా : హాలియా మున్సిపల్ నూతన కమిషనర్‌గా బాధ్యతలు చేపట్టిన రామ దుర్గారెడ్డిని గురువారం పట్టణ కాంగ్రెస్ నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నేతలు నూతన కమిషనర్ రామ దుర్గారెడ్డిని శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ గౌరవ సలహదారు యడవెల్లి నరేందర్‌రెడ్డి, శ్రీనివాస్, ఉపాధ్యక్షుడు సుధాకర్, నాయకులు ఎండీ బాబుద్దీన్ పాల్గొన్నారు.

సభ్యత్వ నమోదులో జిల్లాను ప్రథమ స్థానంలో నిలపాలి



మాట్లాడుతున్న బీజేపీ జిల్లా అధ్యక్షుడు వర్షిత్‌రెడ్డి

మిర్యాలగూడ టౌన్ : బీజేపీ సభ్యత్వ నమోదులో తెలంగాణలో నల్లగొండను ప్రథమ స్థానంలో నిలపాలని ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు నాగం వర్షిత్‌రెడ్డి కార్యకర్తలకు, నాయకులకు పిలుపునిచ్చారు. గురువారం పట్టణంలోని ఆ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన ముఖ్యుల సమావేశంలో పాల్గొని మాట్లాడారు. మండల పార్టీ అధ్యక్షుడు తుమ్మలపల్లి హన్మంతరెడ్డి, పులి విద్యాసాగర్ అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో రాష్ట్ర నేతలు సాధినేని శ్రీనివాస్‌రావు, పాతేపాక సాంబయ్య, జిల్లా పార్టీ ఉపాధ్యక్షులు పురుషోత్తంరెడ్డి, కన్మంతరెడ్డి అశోక్ రెడ్డి, సత్యప్రసాద్. రవికుమార్, శేఖర్, యాదమ్మ, భాగ్యమ్మ తదితరులున్నారు.

పంట నష్టాన్ని ప్రభుత్వానికి నివేదిస్తాం

మిర్యాలగూడ : ఇటీవల కురిసిన భారీ వర్షాల కారణంగా నష్టపోయిన పంటల వివరాలకై సర్వే చేపట్టి ప్రభుత్వానికి నివేదిక సమర్పించి ఆదుకుంటామని జిల్లా అదనపు వ్యవసాయ అధికారి పి. శ్రవణ్‌కుమార్ తెలిపారు. గురువారం దామరచర్ల మండలంలోని వాడపల్లి గ్రామంలో దెబ్బతిన్న పంటలను ఆయన పరిశీలించి మాట్లాడారు. వ్యవసాయాధికారులు ఆయా గ్రామాల్లో దెబ్బతిన్న పంటలకై విస్తృతంగా సర్వే చేపట్టాలని ఆదేశించారు. సర్వే వివరాలను ప్రభుత్వానికి నివేదించి నష్టపోయిన రైతులకు తగు పరిహారం అందేలా కృషి చేస్తామన్నారు. కార్యక్రమంలో కేవీకే శాస్త్రవేత్తలు పల్లవి, రాములమ్మ, ఏవో ఉమారాణి, ఏఈవో పార్వతి, రైతులు ఉన్నారు.

వేములపల్లి(మాడుగులపల్లి) : ఇటీవల మాడుగులపల్లి మండలంలో కురిసన భారీ వర్షాల కారణంగా పంట నష్టపోయిన వివరాలను ప్రభుత్వానికి నివేదిస్తామని జిల్లా అదనపు వ్యవసాయాధికారి పి. శ్రవణ్‌కుమార్ అన్నారు. గురువారం మాడుగులపల్లి మండలంలోని పూసలపాడు గ్రామంలో పంటనష్టపోయిన రైతుల పొలాలను ఆయన సందర్శించి రైతులతో మాట్లాడారు. అదేవిధంగా గ్రామంలో రుణమాఫీకి సంబంధించిన రైతు కుటుంబసభ్యుల నిర్ధారణ కార్యక్రమాన్ని ఆయన పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కుటుంబ సభ్యుల నిర్ధారణ కాని రైతులు వారి కుటుంబసభ్యులందరి ఆధార్‌కార్డు జీరాక్స్ పత్రాలను ధ్రువీకరణ పత్రానికి జతజేసి వ్యవసాయాధికారులకు అందించాలన్నారు. ఆయన వెంట మండల వ్యవసాయాధికారి శివరామ్‌కుమార్, ఏఈఓ వేణుగోపాల్, రైతులు చేపూరి సత్యనారాయణ, వేణుగోపాల్, రైతులు చేపూరి సత్యనారాయణ, మందడి శ్రీధర్‌రెడ్డి, పడిగపాటి అంజయ్య, వెంకన్న, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.



వాడపల్లిలో పంటను పరిశీలిస్తున్న జిల్లా అదనపు వ్యవసాయశాఖ అధికారి శ్రవణ్‌కుమార్

గ్రామాల సర్వతోముఖాభివృద్ధికి కృషి

- దేవరకొండ ఎమ్మెల్యే బాలునాయక్

చందంపేట : గ్రామాల సర్వతోముఖాభివృద్ధికి కృషి చేస్తానని దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ అన్నారు. గురువారం మండలంలోని లెద్వతండా నుంచి కోరుట్ల వరకు రూ.2.25కోట్లతో నిర్మించనున్న రోడ్డు నిర్మాణ పనులకు, కంబాలపల్లి రోడ్డు నుంచి కోరుట్ల వరకు రూ.80లక్షలతో నిర్మించనున్న రోడ్డు పనులకు ఎమ్మెల్యే బాలునాయక్ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో మౌలిక సదుపాయాల కల్పనకు తనవంతు కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్లు జాలె నర్సింహారెడ్డి, శ్రీశైలంయాదవ్, నాయకులు కోతి యుగేందర్‌రెడ్డి, మాధవరెడ్డి, సురేష్‌గౌడ్, మాజి ఎంపిపిలు పార్వతి, సర్వయ్య, గోందుయాదవ్, మండల పార్టీ అధ్యక్షులు లోకసాని కృష్ణయ్య, జర్పుల బద్యానాయక్, మల్లారెడ్డి, రమేష్, తిరుపతిరెడ్డి, మన్మథరెడ్డి, రామకృష్ణారెడ్డి, రాంసింగ్, కిన్నెర హరికృష్ణ, సుభాష్ తదితరులు పాల్గొన్నారు.



కోరుట్లలో రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే బాలునాయక్

సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు అందజేత



లబ్ధిదారులకు చెక్కులు అందజేస్తున్న ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి

మిర్యాలగూడ : మండలంలోని ఆయా గ్రామాలకు చెందిన 122మందికి మంజూరైన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి గురువారం తన క్యాంపు కార్యాలయంలో లబ్ధిదారులకు అందజేశారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సీఎం సహాయ నిధి ఆపదలో ఉన్న నిరుపేదలకు వరం లాంటిదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం పేదల సంక్షేమానికి అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి అమలు చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పొదిల శ్రీనివాస్, తలకొప్పుల సైదులు, నాయకులు జిందా, శంకర్‌రెడ్డి, రవీందర్‌రెడ్డి, సైదులు, బుచ్చిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

త్రిపురారం : మండల వ్యాప్తంగా వివిధ గ్రామాల్లో 53మంది లబ్ధిదారులకు మంజూరైన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను గురువారం కాంగ్రెస్ మ ండల అధ్యక్షుడు బుచ్చిరెడ్డి అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ పాండమ్మ, శ్రీనివాస్ రెడ్డి, భాస్కర్ నాయక్, వర్కింగ్ ప్రెసిడెంట్ రవి కుమార్, చంద్రా రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, జానయ్య ఉన్నారు.

స్కాలర్‌షిప్ భిక్ష కాదు..విద్యార్థుల హక్కు

మిర్యాలగూడ అర్బన్ : ప్రభుత్వం అందించే స్కాలర్‌షిప్ భిక్ష కాదని అది విద్యార్థుల హక్కు అని, పెండింగ్‌లో ఉన్న రూ.8వేల కోట్లు తక్షణమే విడుదల చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఖమ్మంపాటి శంకర్, డీవైఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు రవినాయక్‌లు డిమాండ్ చేశారు. గురువారం ఎస్ఎఫ్ఐ మోటార్ సైకిల్ యాత్రలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో వేములపల్లి మాజీ ఎంపీపీ పాదూరి గోవర్ధన, ఎస్ఎఫ్ఐ నాయకులు ఎండీ.అంజాద్, శ్రీను, కుంచం కావ్య, రమావత్ లక్ష్మణ్, కుర్ర సైదానాయక్, కోరె రమేష్, రవీందర్, జగన్, వీరన్న, సాయి, మాదవి, స్పందన, రవి, కిరణ్, సంపత్ తదితరులు పాల్గొన్నారు.

హాస్టల్ విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలి

మిర్యాలగూడ : ప్రభుత్వ సంక్షేమ వసతి గృహాల్లో పేద విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని ఎస్ఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి ఖమ్మంపాటి శంకర్ అన్నారు. ఎస్ఎఫ్ఐ చేపట్టిన మోటార్ సైకిల్ పోరు యాత్ర గురువారం దామరచర్ల మండల కేంద్రానికి చేరుకుంది. అక్కడ స్థానిక నాయకులు వారికి ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో ధీరావత్ శ్రీను, కావ్య, లక్ష్మణ్‌నాయక్, సైదా, వెంకటేష్, రమేష్, రవీందర్, వీరన్న పాల్గొన్నారు.

వేములపల్లి : మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాల, మాడుగులపల్లి కేజీబీవీ విద్యార్థినుల సమస్యలు పరిష్కరించకుండా రాజకీయాలు చేయొద్దని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఆకారపు నరేష్, ఖమ్మంపాటి శంకర్‌లు అన్నారు. విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం ఎస్ఎఫ్ఐ చేపట్టిన మోటార్ సైకిల్ పోరుయాత్ర గురువారం మండల కేంద్రానికి చేరుకోగా వారు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ గోవర్ధని, నాయకులు శ్రీనివాస్, వెంకన్న, సైదులు, కావ్య, స్పందన, పావని, శ్రీనునాయక్, జగన్, సైదా, పాల్గొన్నారు.

అడవిదేవులపల్లి : సంక్షేమ హాస్టళ్ల సంరక్షణ కోసం ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో చేపట్టిన మోటార్ సైకిల్ పోరుయాత్ర గురువారం అడవిదేవులపల్లికి చేరుకుంది. ఈ యాత్రకు పలువురు ఎస్ఎఫ్ఐ నాయకులు, విద్యార్థులు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ నాయకులు మాట్లాడుతూ ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఆకారపు నరేష్, శంకర్, బాలికల కన్వీనర్ కావ్య, జిల్లా నాయకులు సైదానాయక్, లక్ష్మణ్, వెంకటేష్, రవీందర్, జగదీష్, వీరప్ప, సంపత్, శ్రవణ్, స్పందన, పావని, సాయి, చందు పాల్గొన్నారు.



మిర్యాలగూడ అర్బన్ : పోరుయాత్రకు స్వాగతం పలుకుతున్న నాయకులు

పట్టదారు పాసుపుస్తకాలు అందించాలని వినతి

తిరుమలగిరి(నాగార్జునసాగర్): పైలెట్ ప్రాజెక్టులో భాగంగా ప్రస్తుతం మండలంలో కొనసాగుతున్న భూ సర్వేలోనే తమ తండా రైతులకు శాశ్వత పట్టాదార్ పాసుపుస్తకాలను పూర్తిస్థాయిలో అందించాలని కోరుతూ మండలంలోని సుంకిశాల తండా రైతులు గురువారం మాజీ మంత్రి కుందూరు జానారెడ్డికి వినతిపత్రం అందజేశారు. నాగార్జునసాగర్ ప్రాజెక్టు నిర్మాణ సమయంలో తమ తండా ముంపునకు గురికావడంతో సుంకిశాలతండాలో పునరావాసం కల్పించినట్లు వారు తెలిపారు. ఆ సమయంలో తమ విలువైన భూములను సైతం కోల్పోనట్లు వారు వివరించారు. సుంకిశాలతండాలో సర్వేనంబర్ 67, 255లో గతంలో 2900 ఎకరాల భూమిని డిఫారెస్టులో భాగంగా పంపిణీ చేసి ఆర్ఓఎఫ్ఆర్‌లో భాగంగా కొద్ది మందికి మాత్రమే పట్టాలు వచ్చినట్లు తెలిపారు. ఇంకా సగం మంది రైతులకు పైగా పట్టాలు రాలేదని, పట్టాలు వచ్చిన రైతులకు కూడా నేటికీ ఆన్‌లైన్‌లో 1బీలు రాకపోవడంతో ప్రభుత్వాలు అందించే పథకాలను దూరం అవుతున్నట్లు వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైన ప్రభుత్వం పూర్తిస్థాయిలో తమకు న్యాయం చేసే విధంగా కృషి చేయాలని వినతిపత్రంలో వివరించినట్లు వారు తెలిపారు. వినతిపత్రం అందజేసిన వారిలో కేశావత్ నాగేష్ నాయక్, పాల్తీ శంకర్ నాయక్, కోడావత్ హనుమంతు, జబ్బర్ నాయక్, బీమ్లా, అన్నానాయక్, సోము తదితరులు ఉన్నారు.

పోషకాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం

తిరుమలగిరి(నాగార్జునసాగర్) : పోషకాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యాన్ని పొందవచ్చని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ విజయలక్ష్మీ అన్నారు. పోషన్ అభియాన్‌లో భాగంగా గురువారం మండల కేంద్రంలోని కస్తూరిబాగాంధీ బాలికల పాఠశాలతో పాటు, నేతాపురం అంగన్‌వాడీ కేంద్రం1లో పోషణ్ మాసం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సూపర్‌వైజర్ విజయలక్ష్మీ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు రమణ, కళావతి, పుష్ప, పాపమ్మ, కస్తూర్బ పాఠశాల ఎస్ఓ కవిత, ఉపాధ్యాయులు కృష్ణవేణి, పుష్పలత, మీన , సుల్తానా,హిమబిందు, గంగ, మల్లీశ్వరి పాల్గొన్నారు.

అడవిదేవులపల్లి : అడవిదేవులపల్లి మండల కేంద్రంలోని అంగన్‌వాడీ కేంద్రంలో పోషణ్ అభియాన్ కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఐసీడీఎస్ సూపర్‌వైజర్ నాగమణి పౌష్టికాహారం గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు నాగలక్ష్మి, అన్నపూర్ణతో పాటు తల్లులు, కిశోర బాలికలు తదితరులున్నారు.



పిల్లల ఎత్తు, బరువులను నమోదు చేస్తున్న సీడీపీఓ

హాలియా : ఆరోగ్యవంతమైన సమాజమే లక్ష్యంగా ప్రభుత్వం పోషణమాసం కార్యక్రమం నిర్వహిస్తుందని సీడీపీఓ ఉదయశ్రీ అన్నారు. పోషణ మాసం కార్యక్రమంలో భాగంగా హాలియా పట్టణంలో అంగన్‌వాడీ కేంద్రాల్లో టీచర్లకు అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో సూపర్ వైజర్ రమాదేవి, అంగన్‌వాడీ టీచర్లు ఫర్జానా తదితరులు ఉన్నారు.